## సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ
## సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
## భారత ప్రభుత్వం

# భారతదేశంలో విద్యాభ్యాసం చేసేందుకు SCకి చెందిన విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్స్

సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖచే నిర్వహించబడుతున్న SC విద్యార్థుల కోసం పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పథకం రాష్ట్ర ప్రభుత్వాలు మరియు UT అడ్మినిస్ట్రేషన్స్ ద్వారా అమలు చేయబడుతున్న స్కాలర్ షిప్ పథకం. ఈ పథకం పోస్ట్-మెట్రిక్యులేషన్ లేదా పోస్ట్ సెకండరీ దశలో చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు వారి విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడానికి వారికి వీలు కలిగేలా ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. భారత దేశంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు స్కాలర్‌షిప్ పథకం కోసం అర్హులు. ఇవి దరఖాస్తుదారుకు చెందిన అనగా అతను/ఆమె నివసించే ప్రాంతానికి చెందిన రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం ద్వారా ఇవ్వబడతాయి.

**లక్ష్యాలు:**

పేద కుటుంబాల నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఉన్నత విద్యలో SC విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తిని గణనీయంగా పెంచడానికి.

పోస్ట్-మెట్రిక్యులేషన్ లేదా పోస్ట్-సెకండరీ దశలో SC విద్యార్థులు వారి విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడానికి వారికి వీలు కలిగేలా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు.

**అర్హతా నిబంధనలు:**

- స్కాలర్‌షిప్స్ భారత జాతీయులకు మాత్రమే ఉంటాయి.
- విద్యార్థులు షెడ్యూల్డ్ కులానికి చెంది ఉండాలి మరియు పోస్ట్-మెట్రిక్ స్థాయిలో చదువుతుండాలి.

**ఆదాయ గరిష్ట పరిమితి:**

తల్లిదండ్రుల/ సంరక్షకుల వార్షిక ఆదాయం: అన్ని వనరుల నుండి వచ్చిన తల్లిదండ్రుల/ సంరక్షకుల ఆదాయం సంవత్సరానికి రూ.2.5 లక్షలకు మించని విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయబడును.

**స్కాలర్‌షిప్ అంశాలు:**

- రాష్ట్ర ప్రభుత్వ ఫీజు నిర్ధారణ/ హేతుబద్ధీకరణ కమిటీచే నిర్ణయించిన విధంగా ట్యూషన్ ఫీజుతోపాటు తప్పనిసరి వాపసురాని ఫీజులు.
- అకడమిక్ అలవెన్స్.

**గ్రూప్ 1:**

డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రొఫెషనల్ కోర్సులు

డే స్కాలర్ - సంవత్సరానికి రూ.7000

హాస్టల్‌లో ఉండే వారు - సంవత్సరానికి రూ.13500

**గ్రూప్ 2:**

డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికెట్‌కు వెళ్ళే ఇతర ప్రొఫెషనల్ కోర్సులు

డే స్కాలర్ - సంవత్సరానికి రూ.6500

హాస్టల్‌లో ఉండే వారు - సంవత్సరానికి రూ.9500

**గ్రూప్ 3:**

గ్రూప్ 1 మరియు గ్రూప్ 2 క్రింద కవర్ కాని గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు

డే స్కాలర్ - సంవత్సరానికి రూ.3000

హాస్టల్‌లో ఉండే వారు - సంవత్సరానికి రూ.6000

**గ్రూప్ 4:**

అన్ని పోస్ట్ మెట్రిక్యులేషన్ (పోస్ట్ క్లాస్ X స్థాయి) నాన్ - డిగ్రీ కోర్సులు

డే స్కాలర్ - సంవత్సరానికి రూ.2500

హాస్టల్‌లో ఉండే వారు - సంవత్సరానికి రూ.4000

*** దివ్యాంగ్ విద్యార్థుల కోసం 10% అదనపు అలవెన్స్**

## 2022-23 కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభం:

- రిజిస్ట్రేషన్ కోసం పోర్టల్ 14 ఏప్రిల్, 2022 నుండి తెరిచి ఉంది.
- ఇప్పుడే **https://scholarship.gov.in/**లో దరఖాస్తు చేయండి

మరింత సమాచారం కోసం ఈ QRను స్కాన్ చేయండి

CBC 38101/11/0016/2223